భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి




**భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా:** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అందించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అధికారులను కోరారు.

సంగారెడ్డిలో నిర్వహించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమావేశంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల సమస్యలను ఆమె అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నవాబ్‌పేట, రత్నాపూర్, కొంగోడు, ఎం. జలాల్‌పూర్, రైలాపూర్ తండా గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

అలాగే వారిగుంతం, సంగాయిపేట, కుల్చారం, చిన్నఘనపూర్, ఎనగండ్ల, అంసాన్‌పల్లి గ్రామాల్లో పీఓటీ పట్టాలకు సంబంధించిన సమస్యలను అధికారులకు వివరించారు. ఆయా గ్రామాల్లో భూ సమస్యలు, పట్టాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.



## అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలి

నర్సాపూర్, దౌంతి, హత్నూర ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారుల సమస్యను కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. అర్హులను గుర్తించి వారికి ఇళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను కోరారు.

భూ సమస్యలు పరిష్కారం కావడంతో పాటు, ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

© 2026 Bharath Samachar